మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నేడు తెలంగాణ విద్యుత్ విజయోత్సవం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 5న సోమవారం జిల్లాలో తెలంగాణ విద్యుత్తు విజయోత్సవం జరపనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ విద్యుత్ విజయోత్సవం సందర్భంగా జిల్లాలో నియోజకవర్గ స్థాయిల లో రైతులు, వినియోగదారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి విద్యుత్ రంగంలో సాధించిన గుణాత్మక మార్పులు వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని సబ్‌స్టేషన్లు ఇతర విద్యుత్ కార్యాలయాలను సీరియల్ బల్బులతో, పూల తోరణాలతో అలంకరించినట్లు తెలిపారు. విద్యుత్ రంగంలో సాధించిన విజయాలు గురించిన బుక్లెట్‌ను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను, సిబ్బందితో సామూహిక భోజనాలు నిర్వహిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## కురిసిన వర్షం-ప్రజల్లో ఆనందం

**న్యాల్‌కల్, జూన్ 4, ప్రభాతవార్త:** ఏప్రిల్, మే మాసాల్లో ఎండ వేడిమితో తల్లడిల్లిన ప్రజలకు ఆదివారం కురిసన చిరుజల్లులతో ఎండ నుంచి ఉపశమనం పొందారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. రైతులు వ్యవసాయ భూములను దుక్కులు దున్నుకుని ఖరీఫ్‌పంటల సాగుకు సిద్దంగా ఉన్నారు. ఏరువాక పౌర్ణమి పర్వదినంరోజున వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఘనంగా ఏరువాక పౌర్ణమి...**

మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని రైతులు ఘనంగా జరుపుకున్నారు. తాము పోషిస్తున్న పశువులను అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామ శివారులోని ఎల్లమ్మ తల్లి ఆలయం భక్తులతో కళకళ లాడింది. గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు.

కాద్లూర్ గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్ సీరియస్

## సర్పంచ్,కార్యదర్శిలకు, షోకాజ్ నోటీసులు జారీ

**టేక్మాల్, జూన్ 4 ప్రభాతవార్త:** మండలపరిధిలోని కాద్లూర్ గ్రామం లో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్పంచ్ యాదయ్యకు, గ్రామకార్యదర్శి కీర్తికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గ్రామంలో నీటి సరాఫరా, పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా ఉండడంతో వీధులన్ని దుర్గంధం వెదజల్లుతుందన్నారు. గ్రామస్తులు ఒక్కసారిగా రైతు దినోత్సవ సభలో గ్రామంలో ఉన్నమా లేక అడవిలో ఉన్నమా కనీససౌకర్యాలకు నోచుకోకుండా ఉన్నమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ స్పందిస్తూ జిల్లా అధికారులకు గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా తాగునీటి పరిష్కారానికి గ్రామానికి మరో వాటర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజురుచేస్తున్నట్లు చెప్పారు. కాగా గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని పాలకులు, అధికారులు అందుబాటు ఉండకపోవడంతో సమస్యలు ఏలా పరిష్కారమౌతాయని గ్రామస్తులు ప్రశ్నించారు. మురికి కాల్వలు పూర్తి శిథిలమై పోయాయని, వాటి స్థానంలో కొత్త నిర్మాణాలు చేయాలని ఎన్నిమార్లు తీర్మానాలు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. గ్రామ పాలకుల మధ్య సయోధ్య కుదరకో ఏమో మరీ గ్రామ సమస్యలను బహిర్గతం చేసి జిల్లా కలెక్టర్‌చే షోకాజ్ నోటీసులు అందుకున్నారు అసలు ఏం జరిగిందో తెలియదుగాని అధికార పార్టీ సర్పంచ్ గ్రామ కార్యదర్శి సమస్యలను పట్టించుకోకపోవడంతో సమస్యలు విలయతాండవం చేస్తుందని భావించిన అధికారులు ఇద్దరికి షోకాజననోటిసులు జారీచేశారు. ఇకనైనా సమస్యలు త్వరగా పరిష్కారం కావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### దుర్గామాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా



దుర్గామాతను దర్శించుకున్న కలెక్టర్ రాజార్షిషా, దేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, జూన్ 4, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. కలెక్టర్ ప్రత్యేక పూజల అనంతరం రేపు మంత్రి హరీష్‌రావు ప్రారంభించనున్న యాగశాలను పరిశీలించి ఏర్పాట్ల విషయమై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేపటి ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. వీరి వెంట మెదక్ ఆర్డీఓ సాయిరాం, మెదక్ డిఎస్‌పి సైదులు, ఆలయ ఈఓ సార శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులు ఇబ్బందులుపడుతుంటే

## ఆవిర్భావ దినోత్సవం అవసరమా?

**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**



మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, జూన్ 4, ప్రభాతవార్త:** రైతులు ధాన్యాన్ని అమ్ముకోలేక రోడ్డునపడి అవస్థలు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ఆవిర్భావ దశాబ్ది సంబరాలు జరుపుకోవడం అవసరమా అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,నాయకులు ఆంజనేయులుగౌడ్ ప్రశ్నించారు. నర్సాపూర్‌లో వారు మాట్లాడుతూ ఒకవైపు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడం కోసం రోడ్లపై పడి అల్లాడుతుంటే మరో వైపు ప్రభుత్వం తెలంగాణ అవతరణదినోత్సవాలు జరుపుకోవడం సిగ్గు చేటన్నారు. రైతుల ఇబ్బందులు సిఎం కెసిఆర్‌కు, ఎమ్మెల్యే మదన్ రెడ్డికి పట్టదా అని ప్రశ్నించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న సిఎం కెసిఆర్ ఇదేనా రైతు ప్రభుత్వం అంటే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు రైతుల సంక్షేమానికి పెద్ద పీటవేసి రైతుల పక్షాన నిలుస్తునందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, నాయకులు అశోక్, భరత్ గౌడ్, కాగజ్‌మద్దూర్ సర్పంచ్ శివకుమార్, నాయకుల రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్త:** బిజెపి ఎంపి, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ ద్వారా లైంగిక వేధింపులకుగురై నెల రోజులుగా నిరసన తెలుపుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు కనీసం పట్టించుకోవడం లేదని టిఎస్‌యూటిఎఫ్ నాయకులు డిమాండ్‌చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, మహిళలకు ఆ గౌరవం ఈ దేశంలో ఉన్నదని కేంద్ర ప్రభుత్వం నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూ టిఎస్‌యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఐబి నుండి కలెక్టరేట్ వరకు 2కె రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వైజ్ఞాన మంజరి పాల్గొని మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ది ఉన్నా వెంటనే ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా తప్పించాలన్నారు. ఎఫ్ఐఆర్ ఆధారంగా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బి.సాయితేజ, కృష్ణంరాజు, చందర్ రాథోడ్, నాయకులు శ్యాంప్రసాద్, కిష్టయ్య, కృష్ణ, జగన్మోహన్, పూలమ్మ, సాయన్న, లక్ష్మయ్య, నరేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న టీఎస్‌యూటిఎఫ్ నాయకులు

# తెలంగాణ వచ్చాకే ఉద్యోగుల జీతాలు పెరిగాయి

**మెదక్ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి**



ఆయుధాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

**దుబ్బాక, జూన్ 4, ప్రభాతవార్త:** గతంలో పోలీస్‌శాఖలో మహిళ ఉద్యోగులు లేరని తెలంగాణ వచ్చాకే హోంగార్డు స్థాయి మొదలు కుని ఉన్నత స్థాయి వరకు మహిళలను నియమించడం జరిగిందని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని దుబ్బాక పట్టణ పరిధిలో పోలీస్ స్టేషన్‌లో సిఐ మున్నూరు కృష్ణ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో మహిళలను ఏ రంగాలో రాణించలేరని తెలంగాణ రాష్ట్రం వచ్చాకే అన్నిరంగాలతో పాటు పోలీస్ శాఖలో హోంగార్డు మొదలుకుని ఉన్నతస్థాయి వరకు మహిళకు ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగిందన్నారు. సమైఖ్య పాలనలో పోలీస్ శాఖలో నిధుల కొరతతో పాటు సిబ్బంది కొరత, జీతభత్యాలు తక్కువగా ఉండేవని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే అన్ని ప్రభుత్వ రంగాల్లో జీతభత్యాలు పెంచడంతో పాటు ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. పోలీస్ వ్యవస్థ సమాజానికి మంచి మార్గంలో నడిపిస్తుందన్నారు. పోలీస్ వ్యవస్థ లేకపోతే సమాజంలో చాలకరాల హింసలు జరిగేవని, చట్టం అందరిని సమాదృష్టితో చూస్తుందన్నారు. చట్టం అందరికి సమానమేనన్నారు. అనంతరం సిఐ కృష్ణ మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్రం వచ్చాకే ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ రావడం జరిగిందన్నారు.కమ్యూనిటి పోలింగ్ ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గతంతో పోలిస్తే పాస్ పోర్ట్ అప్లై చేసిన వారంలోపే ఎంక్వయిరి జరుగుతుందన్నారు. గతంలో కన్న తక్కువ సమయంలో నేరాలను చేదించడం, ప్రజలకు పోలీస్ వ్యవస్థపై పూర్తిగా నమ్మకం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బత్తుల మహేందర్, నాయకులు బక్కి వెంకటయ్య, రొట్టె రాజమల్లు పంతులు, గన్నె భూంరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్, వార్డు కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఆస బత్తుల స్వామి, దుబ్బాక బాలకిషన్ గౌడ్, దీవిటి కనకయ్య, జిల్లా బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, పోలబోయిన నారాగౌడ్, చింతల కృష్ణ, పాతూరి శ్రీనివాస్, దమ్మగౌని ప్రశాంత్ గౌడ్, నందాల శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నేతలు

## సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తాం

**రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రేషన్ డీలర్లతో గత నెల 22న ప్రభుత్వం, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్‌తో జరిపిన చర్చల్లో ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఈనెల 3 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లామని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రాధా శంకరయ్య, ఉపాధ్యక్షుడు వంగరి నాగ రాజు, జిల్లా అధ్యక్షుడు కూర ప్రకాష్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆదివారం సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. అతి తక్కువ కమీషన్లతో బతకలేక వదిలి వెళ్లలేక అధిక వడ్డీలకు అప్పుతెచ్చి రేషన్ షాపులను నడుపుతున్నామన్నారు. రేషన్ డీలర్లు ఆరోగ్య, పని భద్రత లేదన్నారు. ఎంఎల్‌సిపాయింట్ల నుంచి వచ్చే ప్రతి బస్తాకు 1 కిలో నుంచి 3 కిలోల బియ్యం తూకంలో తక్కువగా వస్తున్నాయని చెప్పారు. దిగుమతి చార్జీలు సైతం తామే భరిస్తున్నామన్నారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనం గ్రామీణ ప్రాంతాలో రూ.30 వేలు, పట్టణ ప్రాంతాలలో రూ. 40 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే డీలర్లకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని చెప్పారు. శాశ్వత ఆథరైజేషన్ ఇవ్వాలన్నారు. కారుణ్య నియామకాలు 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు. చనిపోయిన డీలర్ల దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. రేషన్ డీలర్లు చేపట్టిన సమ్మెకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. సమావేశంలో మహ్మద్ అంకుషావళి, మౌనయ్య, పోగుల వీరేశం, అశోక్, మల్లేశం, అనుముల శివప్రసాద్, లింగారెడ్డిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చింత సందీప్, భానుప్రకాష్, అనితరెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

# కాజిపేటలో గాలివాన బీభత్సం

**నేలకూలిన 40 విద్యుత్ స్తంభాలు, 2 ట్రాన్స్‌ఫార్మర్లు, కూలిపోయిన 4 రేకుల ఇళ్లు, పాక్షికంగా దెబ్బతిన్న 20 ఇళ్లు**



కూలిపోయిన రేకుల ఇల్లు



నేలకొరిగిన విద్యుత్ స్తంభం

**నర్సాపూర్, జూన్ 4, ప్రభాతవార్త:** మండలపరిధిలోని కాజిపేట గ్రామంలో ఆదివారం గాలివాన బీభత్సం సృష్టించింది.గాలివానకు గ్రామంలోగల 4 రేకుల ఇళ్లు పూర్తిగా కూలిపోగా 20 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అంతేగాక 2 ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోగా 40 వరకు విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. 5 స్లాబ్ వేసిన ఇండ్లలో పైన రేలింగ్ కూలిపోయాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. గాలితోపాటు వడగండ్ల వాన కురవడంతో గ్రామస్తులు భయాందోళలనకు గురై ఎవరూ ఇంటి నుంచి బయటకు రాలేదు. కాగా ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోవడం, స్థంబాలు నేలకొరగడంతో గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామంలో అంథకారం నెలకొంది. గ్రామస్తులకు గాలి వానతో తీవ్రంగా నష్టం వాటిల్లిందని సర్పంచ్ హేమలత మదన్‌మోహన్ అన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను బాగుచేయించి స్థంబాలను సరిచేసి విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని విద్యుత్ అధికారులను కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ఇళ్లు కూలిపోయిన వారికి, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు, ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని ఆమె కోరారు.

## పూరతన వృక్షం అగ్నికి ఆహుతి



దగ్ధమవుతున్న చింత చెట్టు

**చిన్నశంకరంపేట, జూన్ 9, ప్రభాతవార్త:** అసలే ఎండలు మండిపోతున్నాయి.ఆపైన ఉక్కపోత. దారి వెంట ఎక్కడైన పచ్చటి చెట్టు కనిపిస్తే కాసేపు సేదతిరుతారు. కాని, చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో ప్రాథమికపాఠశాల వెనకాల ఉన్న పచ్చని చింత చెట్టుకు గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. ఆదివారం ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో గ్రామస్థులు ఆందోళన చెందారు. వెంటనే స్థానిక సర్పంచ్ కుంటా నాగలక్ష్మీకి సమాచారం అందించారు. రామాయంపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. వారు వెళ్లిన వెంటనే పెద్ద వృక్షం నావాజ్ ఇంటిపైన పడి పెద్ద మంటలు ఎగిసిపడ్డాయి. సర్పంచ్ నాగలక్ష్మీ స్థానికుల సహాయంతో మంటలను ఆర్పిచేశారు. గత కొంత కాలంగా మందుబాబులు రాత్రి సమయంలో ఈ చెట్టుకింద మద్యం సేవిస్తున్నారని, ఇది వారిపనేనని స్థానికులు ఆరోపించారు. వృక్షం పక్కనే ఉన్న పాఠశాలపైన పడి ఉంటే పెను ప్రమాదం జరిగి ఉండేది. పూరతన కాలం నుండి ఈ వృక్షం తన స్థలంలో ఉందని నవాజ్ తెలిపారు. ఎంతో మంది ఎండకాలంలో సేదతీరేవారని, పిల్లలు సైతం ఈ చెట్టుకింద ఆడుకునేవారు. పూరతన వృక్షంను తగలపెట్టడం బాదకరమని గ్రామస్థులు తెలిపారు.





రైతు దినోత్సవంలో మంత్రి హరీష్‌రావు ఫొటో లేని ఫ్లెక్సీ

## ప్రొటోకాల్ పాటించకుండా రైతు దినోత్సవం

**స్థానిక మంత్రి హరీష్‌రావు ఫొటో లేకుండా సమావేశం**

**కొండపాక, జూన్ 4, ప్రభాతవార్త**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుకునూరుపల్లి రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవం సందర్భంగా ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఫోటో లేకుండా రైతు దినోత్సవ సమావేశం నిర్వహిస్తుండగా అక్కడికి వచ్చిన ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కొల సద్గుణ స్థానిక మంత్రి ఫోటో లేకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారని అధికారులను అమె నిలదీశారు. దీంతో అక్కడే ఉన్న ఒ ఇద్దరు స్థానిక నాయకులు కలుగజేసుకొని మంత్రి ఫోటో లేకుంటే ఎమైతుంది అని అమెను ఎదురు ప్రశ్నించారు. సమావేశం వాయిదా వేసిన సరే కాని ప్రోటోకాల్ పాటించకుండా స్థానిక మంత్రి ఫోటో లేకుంటే ఎలా, ఫోటో పెట్టాల్సిందేనని మరి కొంత మంది గట్టిగా వాదిస్తు అగ్రహం వ్యక్తం చేశారు. దాంతో తప్పని సరి పరిస్థితిలో ఒ పాత ఫ్లెక్సీని తెచ్చి పెట్టారు. అనంతరం సమావేశానికి వచ్చిన అతిథులు అందరు మాట్లాడారు. చివరగా కొల సద్గుణ మాట్లాడుతుండగా సర్పంచ్ ఒక్కొక్కరిని బయటకు పంపిస్తు బోజనాలు ప్రారంభించడంతో సమావేశ మందిరంలో ఎవరు లేకుండా వెళ్లడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. రైతు దినోత్సవ సమావేశానికి 200 మంది రైతులు కూడా హాజరు కాకపోవడంతో సమావేశం తూ..తూ..మంత్రంగా సాగింది. రైతు వేదికలో ఫ్యాన్‌లు పని చేయకపోవడంతో గాలి రాక వచ్చిన వారు సైతం ఉక్కపోత తట్టుకోలేక సమావేశ మందిరంలో నుండి బయటకు వెళ్లిపోయారు. ఇది అధికారుల వైఫల్యామా లేక నాయకుల వైఫల్యామా అని కొంత మంది రైతులు మండి పడ్డారు.

# కిరాయికి ఇవ్వని షట్టర్లు..

**కుకునూరుపల్లి గ్రామ పంచాయతీకి నష్టం**

**కొండపాక, జూన్ 4, ప్రభాతవార్త :** సర్పంచ్ పొల్కంపల్లి జయంతి నరేందర్ నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయతీ ఆర్థికంగా నష్టపోతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం కుకునూరుపల్లి గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాడి దాదాపు 6 దాటిపోతున్న ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న షటర్లను (మాడిగలను) అద్దెకు ఇవ్వకపోవడం వల్ల ఆర్థికంగా నష్టం జరుగుతుందని వాపోతున్నారు. షటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా యుద్ద ప్రాతిపాదికన పనులు పూర్తి చేసి పైన తత్కాలికంగా తహసీల్దార్ కార్యాలయనికి కెటాయించారు. కాని కార్యాలయం కి ఒద ఉన్న నాలుగు షటర్లను కిరాయికు ఇవ్వకుండా ఖాళీగా ఉంచడంవల్ల గ్రామ పంచాయతీకి రావాలసిన అదనపు ఆదాయం రాకుండా పోతుందంటున్నారు. గత నాలుగు నెలల క్రితం ఒక్కొక్క షటర్‌కు రూ॥ 9 వేల కిరాయిగా నిర్ణయించి గ్రామ పంచాతీలో తీర్మాణం చేసినప్పటికి సర్పంచ్ పట్టించుకోకపోవడం వల్ల గత 6 నెలల నుండి ఇప్పటి వరకు రూ॥ 2 లక్షలపై చిలుకు కిరాయిల ద్వారా వచ్చి ఆదాయన్ని గ్రామ పంచాయతీ నష్ట పోవాల్సి వచిందని గ్రామస్తులు తెలిపారు. ఆదే విధంగా తై బజారు వేలం వేయకుండా రెండు సంవత్సరాల నుండి సర్పంచ్ నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తుండడంతో గ్రామపంచాయతీకి ఆదాయం రాకుండా పోతుందన్నారు. ఇప్పటికైన జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకొని పంచాయతీ షటర్లు, తై బజారు వేలం వేసేలా చర్యలు తీసుకొవాలని కోరుతున్నారు.





కుకునూరుపల్లిలో కిరాయకు ఇవ్వకుండా ఖాళీగా ఉన్న షటర్లు

## సంగారెడ్డిలో ఘనంగా పోలీసు వాహన ర్యాలీ

**-ర్యాలీని జండా ఊపి ప్రారంభించిన జడ్పీ చైర్మన్**



కళాబృందం బాధ్యులు ప్రదర్శనల

**సంగారెడ్డి టౌన్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవాన్ని జరుపుకున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో పోలీసు వాహనాల ర్యాలిని జిల్లా కలెక్టర్ డాక్టర ఏ శరత్‌కుమార్, జిల్లా ఎస్‌పి రమణకుమార్‌తో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని అంబేద్కర్ మైదానం నుంచి ప్రారంభమైన వాహనాల ర్యాలీ వాహనాలు రయ్ రయ్ మంటూ కొత్త బస్టాండ్, ఐబి చౌరస్తా, బైపాస్ రోడ్డు, బసవేశ్వర చౌక్‌ల నుంచి పోతిరెడ్డి పల్లి క్రాస్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ కార్యాలయం వరకు కొనసాగింది. ర్యాలీలో పోలీస్ పెట్రో కార్, బ్లూ కోల్ట్ వాహనాలు, ట్రాఫిక్ వాహనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చెప్పవచ్చు. వాహనాల ర్యాలీతో పాటు కళాబృందాలు, షీ-టీం, భరోసా సిబ్బంది చేపట్టిన ప్రదర్శ ప్రదర్శనలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి టి ఉషావిశ్వనాథ్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా సురక్ష దినోత్సవం-స్వచ్ఛందంగా రక్తదానం

**న్యాల్‌కల్, జూన్ 2, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవాన్ని జరుపుకున్నారు. సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని జహీరాబాద్‌లోని వాసవీ కళ్యాణ మండలంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయా గ్రామాల నుంచి యువకులు, ప్రజప్రతినిధులు స్వచ్ఛందంగా వచ్చి రక్తాన్ని దానం చేశారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు అందుకున్న రోగులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిఎస్‌పి రఘు, సిఐలు నోముల వెంకటేశం, తోట భూపతి, ఆయా ఠాణాల ఎస్ఐలు వినయ్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్, పరమేశ్వర్, ఏడుకొండలు, కాశీనాథ్, సురేష్‌లు పండ్లను పంపిణిచేశారు.ఈ సందర్భంగా హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ పోలీసు సిబ్బంది రక్తాన్ని దానం చేశారు. శిబిరంలో రక్తం దానం చేసిన దాతలకు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, పోలీసు అధికారులు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు.



రోగులకు పండ్లను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే, డిఎస్‌పిల దృశ్యం

# పైప్‌లైన్ పగిలి వృధాగా పోతున్న తాగునీరు

**అల్లాదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామ సమీపంలోని 161 జాతీయ రహదారిపక్కన మిషన్ భగీరథపైప్‌లైన్ పగిలి మిషన్ భగీరథ నీరు ఉధృతంగా పంట పొలాల్లోకి వెళ్తున్నాయి. నీటి ఉధృతికి 161 జాతీయ రహదారి ప్రక్కన సర్వీస్ రోడ్డు రాళ్లు, మట్టితో నిండిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రతి గ్రామానికి మంచి నీరు అందించాలన్న ఉద్దేశంతో మిషన్ భగీరథ పైప్‌లైన్ల ద్వారా మంచినీటిని గ్రామాలకు సరఫరా చేస్తుంది. కానీ కింది స్థాయిలో మాత్రం ఆచరించడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం ఏదో ఒక చోట పైప్‌లైన్ లీకేజీతో గ్రామాలకు సరిగ్గా నీరు అందించలేక పోతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అల్లాదుర్గం మండలం మీదుగా నిజామాబాద్ ప్రాంతానికి భగీరథ నీరు సరఫరా చేస్తున్న పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది. ఈ నీటి ఉధృతికి రోడ్డుపైకి రాళ్లు, మట్టి చేరడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఆ సమయంలో ప్రధాన రహదారిపై వాహనదారులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భగీరథ నీరు ఉధృతంగా పోతుండటంతో ప్రక్కన పంట పొలాలు నీటితో నిండాయి. అటుగా వెళ్తున్న కొంత మంది పైప్‌లైన్ పగిలింది గమనించి సంబంధించి మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించారు. ఈ పైప్‌లైన్ లేకేజీ గత మూడు నెలల నుండి జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ లీకేజీతో నీరు పంట పొలాల్లో చేరడంతో దున్నుకునేందుకు ఇబ్బందిగా మారిందని పలుసార్లు మిషన్ భగీరథ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తరచూ పైప్‌లైన్ లీకేజీలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి 161 జాతీయ రహదారి ప్రక్కన పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మత్తు చేయాలని చిల్వర్, అల్లాదుర్గం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



పైప్ లైన్ పగిలి వృధాగా పోతున్న తాగునీరు

## అంబేద్కర్ లోహియా కమ్యూనిటిహాల్ భవనాన్ని మాదిగ బంధు మిత్ర సంఘానికి అప్పగించాలి

అప్జల్‌గంజ్, జూన్ 4 ప్రభాతవార్త: చుడీ బజార్‌లో నూతనంగా నిర్మాణం చేపట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లోహియా కమ్యూనిటిహాల్ భవనాన్ని మాదిగ బంధు మిత్ర సంఘానికి అప్పగించాలని మాదిగ బంధు మిత్ర సంఘం మహా నగర పాలక సంస్థను కోరారు. ఈమేరకు ఆదివారం చుడీ బజార్ అంబేద్కర్ లోహియా కమ్యూనిటిహాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి పి.సు మన్‌కుమార్ మాట్లాడుతూ చుడీబజార్, జుమ్మెరాత్ బజార్ పరిసరా ప్రాంతాలల్లో అధికంగా దళితులు ఉన్నట్లు తెలిపారు.పేద బడుగు బలహీన వర్గాల వారి పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పంక్షన్‌హాల్ తీసుకునే శక్తి లేదన్నారు. ఈ విషయమై తెలంగాణ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, సాంఘీక సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్, మహా నగర పాలక సంస్థ కమిషనర్ లోకేష్‌కుమార్‌ను కలిసి విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో పి.వెంకటేష్, జి.రాజేష్, జె.నరహరి, పి.క్రాంతికుమార్, ఎం.బి.అనిల్‌కుమార్, బి.శ్రీనివాస్, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నూతన అంబేద్కర్ కమ్యూనిటిహాల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు సుమాన్ కుమార్

## రేషన్ డీలర్ల సమ్మెకు సంపూర్ణంగా మద్దతు : ఎఐటియుసి

సైఫాబాద్, జూన్ 4 ప్రభాతవార్త: తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్ల చేపట్టిన సమ్మెకు ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణంగా మద్దతు ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 97 లక్షల మంది వినియోగదారులకు 17,200 మంది రేషన్ డీలర్లు ప్రజా పంపిణి పథకం కింద బియ్యం, గోదుమలు, చెక్కర, తదితర వస్తువులను ప్రజలకు అందించడంలో చురుకైన పాత్రను పోషిస్తున్నారని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ తెలిపారు. రేషన్ డీలర్ల ఆదాయం నానాటికి దిగజారిపోయిందని, అప్పుల పాలైనామని, కెరళ రాష్ట్రంలో మాదిరిగా నెలకు 30 వేల రూపాయలు చెల్లించాలని, కెరలలో మాదిరిగా 21 రకాల వస్తువులను రేషన్ డీలర్లు పంపిణికి అవకాశం కల్పించాలని, 1 శాతం తరుగును అమోదించాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో రేషన్ డీలర్లు సమ్మెకు దిగవలసి వచ్చిందన్నారు. తక్షణమే రేషన్ డీలర్ల డిమాండ్‌లను ప్రభుత్వం అమోదించి సమ్మెను విరమింపజేయాలని బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీలర్ల సమ్మెకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎఐటియుసి, సివిల్ సప్లయిస్ హామాలీ వర్కర్స్ పోరాటాలు, ఉద్యమాల్లో పాల్గొంటారని ఆయన హెచ్చరించారు.

## వృద్ధుల జీవితాల్లో బ్రతుకు భరోసా కల్పించాలి

**బుల్లితెర సీరియల్ నటుడు ద్వారాకేష్**



వృద్ధ మహిళలకు ఉచితంగా నిత్యాసర వస్తువులు పంపిణి చేస్తున్న ద్వారాకేష్

సైఫాబాద్, జూన్4 ప్రభాతవార్త: పేదరికంలో మగ్గిపోతున్న వృద్ధుల జీవితాల్లో బ్రతుకు భరోసా కల్పించడం మన అందరి బాధ్యతని బుల్లితెర సీరియల్ నటుడు ద్వారాకేష్ చెప్పారు. యువకుల్లో సామాజిక సేవా, దేశభక్తి, పెద్దల పట్ల గౌరవం, ప్రేమానురాగాలు ఉండాలని ఆయన సూచించారు. శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ వృద్ధ మహిళలకు నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సినిమాలు, సిరియల్స్ సందేశాత్మకంగా ఉండాలని, దేశభక్తి, ప్రమానురాగాల కలయక కలిగి సమాజాన్ని మేల్కోలిపే విధంగా ఉండాలని చెప్పారు. దేశంలో ఎక్కువగా యువత ఉండటం మన అదృష్టంగా భావించాలని, వారి ద్వారానే దేశం పురోభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. మన యువత, మన దేశం ప్రపంచానికి మార్గదర్శకం కావాలని అయన ఆకాంక్షించారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న జి-20 సమావేశాలకు ప్రపంచ వ్యాప్తంగా అధిక దేశాలు పాల్గొంటున్న నేపధ్యంలో వారికి మన దేశంలో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు వృద్ధుల సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలను తెలియపర్చి ప్రపంచ వృద్ధుల శాంతిని కోరుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపకుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా, దుర్గారామ్ పాల్గొన్నారు.

## సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలు చేస్తున్న సేవలను వినియోగించుకోవాలి

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి**

చిక్కడపల్లి, జూన్ 4 ప్రభాతవార్త: సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లిలో వివేక్ నగర్ యూనియన్‌బ్యాంక్ వీధిలో ప్రముఖ సాహితీవేత్త చిక్కారామదాసు, చిక్కా రవికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలు ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జూన్ 30వ తేదీ వరకు శాలువలు, జ్ఞాపికలు, అవార్డ్స్, షీల్డులు, క్రౌన్స్ తదితర వస్తూవులు ఉత్పత్తి ధరలకే విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి నాగేశ్వరరావు, మిద్దె సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

### తెలుగుజాతి ఉన్నంతకాలం ఎస్పీబాలు గానం చిరస్థాయిగా నిలిచి ఉంటుంది

చిక్కడపల్లి, జూన్ 4 ప్రభాతవార్త: తెలుగుజాతి ఉన్నంతకాలం గానగంధర్వ ఎస్పీ.బాలసుబ్రహ్మణ్యం గానం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నళినీ మోహన్‌కుమార్, టిఎంబి బుచ్చిరాజు అన్నారు. బాగ్‌లింగంపల్లిలో ఆదివారం హైదరాబాద్‌లో స్థిరపడ్డ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గానగంధర్వ ఎస్‌పి.బాలసుబ్రహ్మణ్యం 77వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గాయనీ రమాదేవి, రాంగోపాల్, ప్రసాద్‌రావు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, అనూరాధ, పద్మ, సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నళినీ మోహన్‌కుమార్, టిఎంబి.బుచ్చిరాజు మాట్లాడుతూ నాలుగు తరాల హీరోలకు పాటలను పాడి భారత చలనచిత్రరంగంలోనే యశస్వీగా నిలిచిన మహానుభావులు ఎస్పీ.బాలు అని అన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎస్పీ.బాలు పాడిన పాటలను పాడి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు.

### గ్రూప్-1 ప్రిలీమ్స్ ప్రశ్నాపత్రాలు ఉచితంగా పంపిణీ

చిక్కడపల్లి, జూన్ 4 ప్రభాతవార్త: గ్రూప్-1 ప్రిలీమ్స్ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రిలీమ్స్ మాదిరి ప్రశ్నాపత్రాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు కేపీసర్ యూపీఎస్సీ యూనివర్స్ చైర్మన్ కృష్ణప్రదీప్ వివరించారు. 6వ తేదీన ఉదయం 10 గంటలకు అశోక్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉన్న తమ అకాడమిలో ఈ పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ప్రారంభిస్తారని, గ్రూప్-1 ప్రిలీమ్స్ రద్దైన నేపధ్యంలో నిరుదోనయగ యువతకు అండగా నిలవాలనే సంకల్పంతో సామాజిక బాధ్యతగా ఈ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

## ఆక్రమణలను వెంటనే తొలగించి ఫుట్‌పాత్ నిర్మాణాలు చేపట్టాలి

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, జూన్ 4, ప్రభాతవార్త : ఆక్రమణలను వెంటనే తొలగించి ఫుట్‌పాత్ నిర్మాణ, అభివృద్ధి పనులను చేపట్టాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం సనత్‌నగర్‌లోని లోథా అపార్ట్‌మెంట్ వద్ద మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. తమ అపార్ట్‌మెంట్ ముందున్న ఆక్రమణలను తొలగించి ఫుట్‌పాత్ నిర్మించడంతో పాటు గ్రీనరీని ఏర్పాటు చేయాలని మంత్రిని అపార్ట్‌మెంట్ వాసులు కోరారు. దీంతో స్పందించిన మంత్రి వెంటనే ఆక్రమణలను తొలగించాలని ట్రాఫిక్ పోలీసులకు, టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ నుండి ఫతేనగర్ ప్లై ఓవర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తయితే వాహనదారులు, ప్రజలు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అదేవిధంగా ఫతేనగర్ ప్లైఓవర్ విస్తరణ, సనత్‌నగర్ ఇండస్ట్రీయల్ ప్రాంతం నుండి అండర్ పాస్ నిర్మాణం కోసం 100 కోట్ల రూపాయలు మంజూర య్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఫతేనగర్ ప్లైఓవర్ పక్కన ఉన్న కొన్ని నిర్మాణాలను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి సేకరించిందని, వాటిని తొలగించిన అనంతరం ప్లైఓవర్ క్రింద కూడా రోడ్డు విస్తరణ జరిగి రాకపోకలకు ఎంతో సులువుగా సాగుతాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం పని చేస్తున్నామని అన్నారు. సనత్‌నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, జోనల్ కమీషనర్ రవికిరణ్, డిసి మోహన్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రమేష్, హార్టికల్చర్ డిడి శ్రీనివాస్, ఎలక్ట్రికల్ డిఇ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అన్నిరంగాల్లో ముందుకు దూసుకుపోతోంది

**డా. సముద్రాల వేణుగోపాలాచారి**



ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కార గ్రహీతలతో వేణుగోపాలాచారి, శ్రీనివాసగుప్త, షరీఫ్, జి.కృష్ణ తదితర అతిథులు

నాంపల్లి, జూన్ 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో ప్రగతి, విద్య ఆరోగ్యంతోపాటు రకరకాల సౌకర్యాలు అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందడం మనతోపాటు దేశం మొత్తం గమనిస్తోనే ఉందని, రాష్ట్రం పలురంగాల్లో దేశంలోనే నంబరుగా నిలవడం గర్వించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ప్రభుత్వం అన్నిరంగాల అభ్యున్నతికి పాటుపడుతున్న వేళ రాష్ట్రంలోని జి.కృష్ణ నేతృత్వంలోని శిఖరం ఆర్ట్స్ థియేటర్ వంటి ప్రైవేట్ సాంస్కృతిక, సామాజిక, సాహిత్య సేవాసంస్థలు ముందుకువచ్చి తమ వంతు బాధ్యతగా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ కళలు, కళాకారులను ప్రోత్సహించడం, వివిధరంగాల్లో నిష్ణాతులను గుర్తించి వారిని పురస్కారాలతో సత్కరించి ముమ్ముందు వారు మరింతగా తమతమ రంగాల్లో విశేష సేవలందించేందుకు కృషిచేయడానికి దోహదపడడం హర్షదాయకమని జి.కృష్ణను ఎంతగానో అభినందిస్తూ ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారాలందుకొంటున్న ప్రముఖులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్ది కాలంగా రాష్ట్ర అభివృద్ధి ప్రగతిని అట్టడుగు ప్రజలను ప్రతీఒక్కరికీ విశదీకరించడానికే మూడువారాలపాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శిఖరం ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళా మందిరంలో టీవి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మహ్మద్ షరీఫ్ సభాధ్యక్షతన ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారాల ప్రదానోత్సవం, జయహో తెలంగాణ కళా ఉత్సవ్ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సముద్రాల వేణుగోపాలాచారి విశిష్ట అతిథి శ్రీనివాస్‌గుప్తా, గౌరవ అతిథులు అలీఖాన్, వెంకటరమణమూర్తి, మాగంటి ప్రసాద్‌బాబు, వీరభోగ వసంత రాయలు, పద్మారెడ్డి, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జి.కృష్ణ, రోహిత్‌కుమార్ తదితరులతో కలిసి వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖులను ఘ నంగా సత్కరించి ప్రైడ్ ఆఫ్ తెలంగాణ పురస్కారాలను ప్రదానంచేసి ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సభకుముందు నాట్య గురువులు దశరథ, విద్య, శైలజనా యుడుల శిష్యబృందంచే పలు శాస్త్రీయ నృత్యప్రదర్శనలు అత్యంత అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి.

## జిల్లాస్థాయి బ్యాట్మెంటెన్ పోటీల్లో బంగారు పతకం సాధించిన సమీక్షారెడ్డి

**శుభాకాంక్షలు తెలిపిన గండిపేట మండల నాయకులు**

నార్సింగి, జూన్ 4 ప్రభాతవార్త : ఉప్పల్‌లో గోర్ధన్ బ్యాట్మెంటెన్ అకాడమి నిర్వహించిన "రంగారెడ్డి జిల్లా బ్యాట్మెంటెన్ చాంపియన్‌షిప్-2023" పోటీల్లో గండిపేట మండలం మణికొండ గ్రామానికి చెందిన కొండకళ్ల సమీక్షారెడ్డి పసిడి పతకం సాధించి నిర్వాహకులతో శభాష్ అనిపించుకుంది. 14.సంవత్సరాల సమీక్షారెడ్డి అండర్-17. సింగిల్ విభాగంలో తలపడి విజేతగా నిలువడం పట్ల మణికొండ పుర ప్రముఖులు, గండిపేట మండల ప్రజా ప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సమీక్షారెడ్డి తాత కొండకళ్ల రామకృష్ణారెడ్డి మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్. తన కుమారుడు మధుసూదన్‌రెడ్డి కుమార్తె సమీక్షను బ్యాట్మెంటెన్ క్రీడలో రాణించేందుకు గత ఐదారేళ్లుగా ప్రోత్సహిస్తున్నారు. కుటుంబ పెద్దల అంచనాలకన్నా అధికంగా ఆమె ఆటపై పట్టు సాధిస్తూ వస్తుంది. కోర్టులో నిత్యం గంటల తరబడి సాధన చేస్తుంది. జిల్లా స్థాయి పోటీల్లో తనకన్నా పెద్ద వయసున్న క్రీడాకారులతో తలపడి పసిడి పతకాన్ని కైవసం చేసుకొని, తన సత్తాను చాటుకుంది. మరింత పట్టుదలతో సాధన చేసి రాష్ట్ర,జాయతీ స్థాయిలో రాణించేందుకు కష్టపడుతానని సమీక్షారెడ్డి తెలిపారు. ప్రముఖ బ్యాట్మెంటెన్ సీనియర్ కోచ్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశం తరపున ఆడే సత్తా సమీక్షకు ఉందని, ఆటోలో మరిన్ని మెళకువలు నేర్పిస్తామని తెలిపారు.



ఉప్పల్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లాస్థాయి బ్యాట్మెంటెన్ పోటీలలో బంగారు పతకం సాధించిన మణికొండ సమీక్షారెడ్డి

రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్యాట్మెంటెన్ ఆటలో మనుమరాలు సాధించిన పసిడి పతకం చూసి నేను ఎంతో గర్వ పడుతున్నానని తెలిపారు. సమీక్ష భవిష్యత్తులో భారతదేశానికి ఆడాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఆల్ ఇండియా స్విమ్మింగ్ మాస్టర్స్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గండిపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నర్సిహ్మా, మాజీ ఎంపిపి మల్లేష్, బండ్లగూడ జాగిర్ మేయర్ మహేందర్‌గౌడ్, నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ప్రవీణ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు సురేష్‌గౌడ్, బుద్దోలు శ్రీరాములు తదితరులు సమీక్ష ఘనత పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్సాహంగా సాగిన సైలెంట్ ఆర్మ్ డ్రిల్



సైలెంట్ ఆర్మ్ డ్రిల్ నిర్వహిస్తున్న స్పెషల్ పోలీస్ టీమ్

గచ్చిబౌలి, జూన్ 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సైలెంట్ ఆర్మ్ డ్రిల్ ప్రదర్శన ఉత్సాహంగా కొనసాగింది. ఆద్యంతం ఆసక్తికంగా కొనసాగిన ఈ ప్రదర్శనను సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో కొండాపూర్‌లోని ఏఎంబి మాల్ లో నిర్వహించారు. సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాల మేరకు 50 మంది స్పెషల్ పోలీస్ టీమ్ బ ృందంతో నిర్వహించిన ఈ ప్రదర్శన సందర్శకులకు కనువిందు చేసింది. స్పెషల్ పోలీస్ టీమ్ చేసిన మార్చ్ ఫాస్ట్, తుపాకులతో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిసిపి వెంకట్‌రెడ్డి, స్పెషల్ టీం ఇంచార్జ్ ఇన్స్‌పెక్టర్ సిద్దార్థ నాయక్, గచ్చిబౌలి ఎస్ఐ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పటిష్టమైన పోలీసు వ్యవస్థ ఉంది

**కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి**

బేగంపేట జూన్ 4,ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయని, తెలంగాణాలో ఉన్న బద్రతను గమనించిన వ్యాపార వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు.తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఖార్ఖానా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఇన్స్‌పెక్టర్ రవీందర్ యాదవ్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా రాజకీయ నాయకులు, వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు, పౌరులు ఉత్తర మండలం పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు చెందిన అధికారులు,సిబ్బంది ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కంటోన్మెంట్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత ప్రతి పల్లె మొదలు,పట్టణం వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి బద్రతను మరింత పటిష్టం చేయడం జరిగిందన్నారు. ఒకప్పుడు కనీస వసతులకు నోచుకోని పోలీస్‌స్టేషన్లు నేడు అత్యాధునికంగా మారాయన్నారు. తెలంగాణా బేవరేజీస్ కార్పోరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్ మాట్లాడుతూ 2014కు ముందు పోలీస్ వ్యవస్థ ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉండేదని,నేడు రాష్ట్రంలోని పోలీసులకు అత్యాధునికమైన వాహనాలతో పాటు అత్యాధునికమైన వసతులు కల్పించడం జరిగిందన్నారు.ఆధునిక టెక్నాలజీని సైతం అందుబాటులోకి తీసుకు రావడంతో వారు ప్రజలకు మరింత వేగంగా సేవలు అందించగలుగుతున్నారని ఇదంతా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కృషి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషినల్ డీసీపీ రఫిక్,ఏసీపీ సుధీర్,లాస్యనందిత,జక్కుల మహేశ్వరరెడ్డి, ఖార్ఖానా ఇన్స్‌పెక్టర్ రవీందర్‌యాదవ్,బొల్లారం ఇన్స్‌పెక్టర్ మాధవి, తిరుమల గిరి ఇన్స్‌పెక్టర్ శ్రవణ్‌కుమార్, ఎస్సైలు, సిబ్బంది,విధ్యార్ధినీ, విధ్యార్ధులు స్థానికులు పాల్గొన్నారు.



ఖార్ఖానా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

## జీవో నెంబర్ 111ను పునరుద్ధరించాలి

**పర్యావరణవేత్త ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి**



మానవహారంలో ప్రసంగిస్తున్న పర్యావరణవేత్త దొంతి నరసింహారెడ్డి

ధర్నాచౌక్, జూన్4, ప్రభాతవార్త: జీవోనెండర్ 11 రద్దు ఫలితంగా జంట నగరాలకు వరదలు ముంచుకొచ్చే ప్రమాదం ఉందని, తక్షణమే ప్రభుత్వం జీవో నెంబర్ 111 ను పునరుద్ధరించాలని పర్యావరణవేత్త ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై హైదారబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో సేవ్ హుస్సేన్ సాగర్, సేవ్ హైదరాబాద్ నినాదంతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ హుస్సేన్ సాగర్, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ లాంటి చెరువులను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. ప్రముఖ పర్యావరణ వేత్త సాగర్ ధారా మాట్లాడుతూ హుస్సేన్ సాగర్‌లో కాలుష్యంతో ప్రమాదకారిగా మారిందని, ఈ సాగర్‌లో చేరే కాలుష్యాలను అరికడితే క్రమంగా హుస్సేన్ సాగర్‌ను కాలుష్యరహితంగా మార్చవచ్చునని అన్నారు. ప్లాస్టిక్ కాలుష్యంపై పోరాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రాలు సైతం కాలుష్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం సదస్సులు, సెమనార్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సంస్థ నాయకులు డాక్టర్ కంటే సాయన్న, హైదరాబాద్ జిందాబాద్ ప్రధానకార్యదర్శి కే.వీరయ్య, సంయుక్తకార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, నాయకులు పి.శ్రీనివాసరావు, నగేష్, రాజమౌళి, మోహన్, మాధవి, మోహన్ నాయుడు, నాగేశ్వరరావు, సైదులు, గోపాల్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత విద్యా కోసం అడ్మిషన్లు పంపిణి అందజేస్తున్న గడ్డం శ్రీనివాస్‌యాదవ్

## ఉచిత విద్యను అందించేందుకు దరఖాస్తులు అందజేత

బేగంబజార్, జూన్ 4 ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ఇంటర్,డిగ్రీ, పిజి కోర్సుల్లో మూడవ దఫా ధరఖాస్తులను గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో అందచేశారు. విద్యాశాఖ ఫలితాల తరువాత మొదటి,రెండవ, మూడ ధపా కూడా ఉచితంగా విద్యను అందించేందుకుగాను ఇంటర్, డిగ్రీ, పిజి విద్యార్థినీ, విద్యార్థులకు ధరఖాస్తులను అందచేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు,గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. జాంబాగ్ డివిజన్ పరిధి లోని పూసల బస్తీకి చెందిన పలు వురు విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులు గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### 4వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా : మన్నె క్రిషాంక్



4వ వార్డు పికెట్ బస్తీ నిద్రలో ప్రసంగిస్తున్న మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, జూన్ 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 4వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ తెలిపారు. 4వ వార్డు పికెట్ లక్ష్మి నగర్‌లో నిర్వహించిన 11వ బసస్తీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిషాంక్ మాట్లాడుతూ పికెట్ లక్ష్మి నగర్‌లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న ఇండ్ల స్థలాల పట్టా, లక్ష్మి నగర్‌లో ఆర్టీసి బస్సుల పునర్ ప్రారంబానికి, ట్రాన్స్ ఫార్లమర్మర్ల ఏర్పాటుకు తనవంతు కృషి చేసస్తామన్నారు. ఈ నెల 9వ తేదీన మట్‌పోర్ట్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు ఎం.అశోక్, జ్ఞానేశ్వర్, జైయ్‌కుమార్, బాస్కర్, రంగారామ్, సాయి, వినీత్, సతీష్, కిషోర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య



నాంపల్లి, జూన్ 4 ప్రభాతవార్త : హైదరాబాద్ (నాంపల్లి) జీఆర్‌పి పరిధిలోని నేచర్ క్యూర్ ఆస్పత్రి ఫతేనగర్ రైల్వేస్టేషన్ల మధ్య ఒక గుర్తు తెలియని యువకుడు ఆదివారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హైదరాబాద్ జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ నరసింహారావు తెలిపిన వివరాల్లోకి వెళితే నేచర్ క్యూర్ ఆస్పత్రి ఫతేనగర్ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్ నంబరు 177/8/10 వద్ద డౌన్‌లైన్‌లో రైలుపట్టాలపై పడుకొని ఆత్మహత్యకు పాల్పడగా మృతుడి శరీరం నడుము వరకు తెగి రెండుభాగాలుగా వేరుపడి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 25-30 సంవత్సరాలు. ఎత్తు 5.6 అడుగులు. కోలముఖం, నల్లజుట్టు. ఛాతీమీద పుట్టుమచ్చ, ఎడమ చేతిమీద హిందీలో మపచ్చబొట్టు ఉంది. మృతదేహానికి పంచనామా చేసి పోస్టుమార్టం అనంతరం ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కోసం జీఆర్‌పి నాంపల్లి రైల్వే పోలీసుస్టేషన్ నంబరు 040-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ నరసింహారావు మొబైల్ నంబరు 9000394635/ ఎస్ఐ 9848343544లో సంప్రదించవచ్చునని తెలిపారు.

### ఎగ్జిబిషన్ మైదానంలో లింగాయత్‌ల మహా సభ




నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన సభలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

గోషామహల్, జూన్ 4 ప్రభాతవార్త : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆదివారం లింగాయత్ మహా సభ జరిగింది.ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. కాగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్రాలకు చెందిన పెద్ద ఎత్తున లింగాయత్‌లు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన మహాసభ,ర్యాలీలో పాల్గొన్నారు.



సుల్తాన్‌బజార్ ప్రసూతి ఆసుపత్రిలో రోగి సహాయకులకు తెలంగాణ బజరంగ్ సేనా ఆధ్వర్యంలో ఆదివారం అల్పాహారం పంపిణీ చేస్తున్న ఎన్నార్ లక్ష్మణరావుగుప్తా, టి సూర్య, మనోజ్, ప్రవీణ్‌యాదవ్, బాలాజీ, రాజారాం, ఆనంద్‌కాజల్



మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం

**-మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి**

**అక్కన్నపేట, జూన్ 4, ప్రభాతవార్త :** పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం పల్లెపల్లెకు ప్రవీణ్ అన్న..గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మైసమ్మవాగు తండా పరిధిలోని బండమీదితండా,రంగన్నకుంట,మబ్బుకుంటతండాల్లో పర్యటించిన ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలుతోందని,అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులం దరికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు,నిరుద్యోగ బృతి 4వేలు,రైతులకు 2లక్షల రూపాయలు రుణమాఫీ,గ్యాస్ సిలిండర్ 500,ప్రతీ తండాకు బిటిరోడ్లు వేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, నాయకులు పాండ్రాల దాము, మేక రమేష్, రాంబాబు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణకు సన్మానం



మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న దయాకర్‌గౌడ్

**కొల్చారం, జూన్4 ప్రభాతవార్త:** మెదక్‌పట్టణంలోని బీజేపీ కార్యాలయం లో ఆదివారం నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండెల లక్ష్మీనారాయణను ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాతూరి దయాకర్‌గౌడ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం



శ్రీజలాంజనేయస్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు

**నర్సాపూర్, జూన్ 4, ప్రభాతవార్త:** పెద్దచింతకుంట గ్రామ శివారులోని జలహనుమాన్ ఆలయంలోని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. పూజారులు రాధాకృష్ణాశర్మ, శివ, రాజు ఆధ్వర్యంలో జలాంజనేయస్వామికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హనుమానన దీక్షా గురుస్వామి పత్రాల యాదాగౌడ్ స్వామి తో పాటు హనుమాన్ దీక్షా స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయండి



ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, జూన్ 4, ప్రభాతవార్త :** మండలంలోని రామవరం పరిధి లోని బంగారులొద్దితండాతోపాటు ఇటీవల ముంపుకు గురైన పునరావాస కాలనీకి చెందిన సోమాజీతండా, జాలువాయితండా, బోద్యానాయక్‌తండా, చింతల్‌తండాలను కలుపుకుని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ రామవరం 10వవార్డు సభ్యులు బానోతు భాస్కర్‌నాయక్ తండా వాసులతో కలసి ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తండాల్లో 800 మంది జనాభా ఉండగా 500లకుపైగా ఓటర్లు ఉన్నారన్నారు. ఈ తండాలు అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక గ్రామ పంచాయతీ కావాల్సిన అవసరం ఉందన్నారు.

## 70వ రోజుకు చేరిన రామాయంపేట రెవెన్యూ డివిజన్ దీక్షలు




రెవెన్యూ డివిజన్ కోసం రిలే దీక్షలు చేస్తున్న దృశ్యం

**మెదక్, జూన్ 4, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 70వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 70 రోజులనుండి దీక్షలు చేస్తున్నప్పటికీ స్థానిక నాయకులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. అలాగే రామాయంపేటలోని ప్రతి ఒక్కరూ వార్డులోకి వచ్చిన మీ కౌన్సిలర్‌లను రామాయంపేట రెవెన్యూ డివిజన్‌కు ఎందుకోసం మద్దతు తెలపడం లేదని నిలదీయండి అని ప్రజలను కోరారు. రెవెన్యూ డివిజన్ వస్తే స్థానికంగా ఉన్న అన్ని సమస్యలు దానంతటవే ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతాయని తెలపడం జరిగింది. ఇందుకోసం ప్రతి ఒక్క వ్యక్తి తనవంతు బాధ్యతగా రెవెన్యూ డివిజన్ సాధనలో భాగస్వామ్యం కావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మేరు కులస్థులు

**కొల్చారం, జూన్ 4 ప్రభాతవార్త:** మండలపరిధిలోని రంగంపేట గ్రామంలో ఆదివారం సిఎం కేసీఆర్ చిత్రపటానిక మండలంలోని మేరు కులస్తులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరు కులస్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోమ నర్సింలు, దర్జి రాజు, మేరు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



కొహెడలో 5కె రన్‌లో పాల్గొన్న యువకులు



చిన్నకోడూరులో 5కె రన్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం



బెజ్జంకిలో విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న దృశ్యం



హుస్నాబాద్‌లోవిజేతలకు బహుమతులుఅందిస్తున్న సీఐ,మున్సిపల్‌చైర్‌పర్సన్

# ఘనంగా సురక్షా దినోత్సవం

**కోహేడ, జూన్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సం సందర్భంగా కోహేడలో అదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన 5కె రన్ గురుకుల పాఠశాల, తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు 5కెరన్ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అరోగ్య వంతమైన జీవితంకోసం నిత్యం వాకింగ్, రన్నింగ్, యోగ చేయాలన్నారు. 5కె రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి ఎస్ఐ జి.నరేందర్‌రెడ్డి బహుమతులను అందచేశారు. ప్రథమ బహుమతి ఎస్.రాజేష్‌కు రూ. వెయ్యి, ద్వితీయ బహుమతి నవీన్‌కు రూ. 500, తృతీయ బహుమతి ప్రశాంత్‌కు రూ.500 నగదు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాద అశోక్, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు, బిఆర్ఎస్‌పార్టీ ఎస్సీ సెల్‌అధ్యక్షులు వెల్పుల శంకర్, కానిస్టేబుల్ సంజీవ్, రాజు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

**చిన్నకోడూరు, జూన్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సవం సందర్భంగా ఎస్ఐ శివానందం ఆధ్వర్యంలో అదివారం 5కె రన్ ఫర్ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాక్రిష్ణశర్మ, ఎంపిపి కూర మాణిక్య రెడ్డి, రూరల్ సీఐ జానకిరాంరెడ్డి జెండా ఊపి 5కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంకోసం ప్రతిఒక్కరూ వాకింగ్, రన్నింగ్, యోగ భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. 5కె రన్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో సురక్ష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, వైస్ ఎంపిపి కీసర పాపయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్‌చంద్ర, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆంజనేయులు జయవర్ధన్‌రెడ్డి, గాజుల బాబు, కాల్వ ఎల్లయ్య, చంద్రం,లింగం, సుభాష్, స్వామి, బండి మల్లేశం, నాయకులు గుజ్జ రాజు, రాజ లింగం తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**

**బెజ్జంకి, జూన్ 4, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అదివారం సురక్షా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎస్ఐ ప్రవీణ్‌రాజు అధ్వర్యంలో 5 కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు. పరుగు పందెంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరుగుపందెంలో ప్రథమ బహుమతి బొనగిరి అజయ్, ద్వితీయ బొనగిరి అరవింద్, తృతీయ బహుతి శ్రవణ్ గెలుపొందగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,కచ్చు రాజయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపి టిసిలు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** ఆదివారం సురక్ష దినోత్సవంలో భాగంగా పట్టణంలోని ఎల్లమ్మ చెరువుకట్టపై 5కె రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఎర్రల కిరణ్, ఎస్ఐ తోట మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ బ్రిజ్ భూషణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## ఎంపీ బ్రిజ్ భూషణ్ దిష్టిబొమ్మ దహనం

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 4 ప్రభాతవార్త :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళా క్రీడాకారులపై లైంగిక దాడులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. ఆదివారం మంబోజిపల్లి చౌరస్తా వద్ద ఎంపీ బ్రిజ్ భూషణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఎన్నో స్వర్ణ పథకాలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్ల పైన లైంగిక దాడులు జరిగాయని వారు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. దాదాపు 45 రోజుల నుండి వారు న్యాయం కోసం పోరాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎంపీ పదవిలో ఉన్నటువంటి వ్యక్తి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడడం చాల దుర్మార్గమని అన్నారు. ఇప్పటి వరకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేద న్నారు. దేశానికి ఎన్నో స్వర్ణ పథకాలు తెచ్చిన మహిళా రెజ్లర్లకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని అన్నారు. వెంటనే బీజేపీ ఎంపీగా ఉన్నటువంటి బ్రిజ్ భూషన్‌ను ఎంపీ పదవి నుండి తొలగించి అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే దేశ వ్యాప్తం గా ఉద్యమాలు, ఆందోళనలు ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షులు జగన్, సహాయ కార్యదర్శి అజయ్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమాజ సేవ కోసం పాటుపడాలి : ఎంపి

**దుబ్బాక, జూన్ 4, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని మెడికల్ సంస్థలు వ్యాపార ధోరణే కాకుండా సమాజ సేవ కోసం పాటుపడాలని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో ఐటిఐ కళాశాల వద్ద నూతనంగా నిర్మించ తలపెట్టిన దుబ్బాక మండల మెడికల్ అసోసియేషన్ భవనానికి ఎంపి ప్రబాకర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ భవనానికి నా వంతు సహాకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు వడ్లకొండ శ్రీధర్, కార్య దర్శి బింగి ప్రభాకర్, మెడికల్ షాప్ యజమానులు, డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ కాల్వ నరేష్, కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఆస స్వామి, బిఆర్ఎస్ నాయకులు గన్నె భూంరెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, రొట్టె రాజమల్లు, నందాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**రాయపోల్, జూన్ 4 ప్రభాతవార్త :** బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని దుబ్బాక ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావురావు అన్నారు. రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన వెంకని మధు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు అదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.ఎమ్మెల్యే వెంట జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి గజ్వేల్ రాంచంద్రం, నీల తిరుపతి, బాల పోచయ్య, కర్రోని యాదగిరి, హరికృష్ణగౌడ్, రవి, స్వామి, అరవింద్, యాదయ్య, రవి తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులను సన్మానం

**మెదక్ అర్బన్, జూన్4 ప్రభాతవార్త:** బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించి ప్రొసీడింగ్స్ ఇచ్చిన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులను మెదక్ పట్టణంలోని కోదండ రామాలయంలో మెదక్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేశాయిపేట లింగమూర్తిశర్మ, వైద్య శ్రీనివాస్, మిట్టపల్లి ప్రసాద్, సాయిబాబా, భాష్యం మధుసూదనాచారి, అమ్మన్నగారి కృష్ణశర్మ తదితర బ్రాహ్మణోత్తములు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పద్మా దేవేందర్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

## ప్రజల సేవ కోసమే పోలీసు విధుల నిర్వహణ : ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్సై పుష్పరాజ్

**కొండపాక, జూన్ 4, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఫ్రెండ్లీ పోలీసింగ్‌తోపాటు కేసుల సత్వర పరిష్కరినికి చర్యలు తీసుకొవడం జరిగిందని తెలిపారు.గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కొల సద్గుణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిటిసీల మండల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ ఉపాధ్యక్షుడు అమరేందర్, సర్పంచులు కిరణ్ కుమార్, మహిపాల్, చిట్టి మాధురి, మల్లేశం, అమ్ముల రమేష్, సంజీవరెడ్డి, మల్లమారి రవీందర్, కొల శ్రీనివాస్, ఎంపిటిసి పత్తి అంజనేయులు, పిఏసిఎస్ డైరెక్టర్ సురేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, నాయకులు మంచాల కనకరాములు, మిట్టపల్లి రుషి, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## అక్బర్‌పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 5కే రన్



5కే రన్‌ను ప్రారంభిస్తున్న సీఐ కృష్ణ

**దుబ్బాక, జూన్ 4, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో దుబ్బాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మున్నూరు కృష్ణ ఆధ్వర్యంలో అక్బర్‌పేట భూంపల్లిలోని అమరవీరుల స్థూపం నుండి కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు 5కే రన్‌ని నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుదాలను ప్రదర్శనతో పాటు కేసుల పరిశోధనలో వినియోగిస్తున్న అధునాతన సాంకేతికాంశాలు, బ్రీత్ అనలైజెషన్ వంటి పరికరాల గురించి ప్రజలకు వివరించారు. పోలీస్ వ్యవస్థ యావత్ ప్రజానికానికి రక్షణ కవచంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, సర్పంచులు పోతనక రాజయ్య, వంజరి శ్రీనివాస్, ఎస్ఐ బత్తుల మహేందర్, కూతురి కుమార స్వామి, పోలీస్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## వాష్‌సెంటర్ ప్రారంభం

**సదాశివపేట, జూన్ 4, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కేవిఆర్ ఫోం వాష్ సెంటర్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజును కేంద్రం నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి రాజు విరాళం

**సదాశివపేట, జూన్ 4, ప్రభాతవార్త:** కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకలు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు 51వేల రూపాయల విరాళాన్ని అందచేశారు. గ్రామానికి చెందిన క్రిష్టయన్ సోదరులు చర్చి నిర్మాణం విషయాన్ని రాజ దృష్టికి తేగా స్పందించిన రాజు అప్పటికి అప్పుడు మల్లేపల్లి గ్రామానికి చేరుకుని ఆగిపోయిన నిర్మాణం పనులను పరిశీలించి 51వేల రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా క్రిష్టియన్‌లు రాజును సన్మానించారు. కార్యక్రమంలో మల్లేపల్లి, అనంతసాగర్ ఎంపిటిసి సభ్యులు, కొండాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## నేడు జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**కొల్చారం, జూన్4 ప్రభాతవార్త:** నేడు వర్కింగ్ జర్నలిస్టులకు మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సోమవారం ఏడుపాయల హరిత హోటల్ లో ఇళ్ల పట్టాల పంపిణీ చేయనున్నట్లు కొల్చారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాశం శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సుదీర్ఘంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల కళ నేటితో సాకారం కాబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని కొనియాడారు. ఇందుకు సహకరించిన మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిల కృషి మరువలేనిదని తెలిపారు.



తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :** తునికి శ్రీనల్ల పోచమ్మతల్లికి ఏరువాక పున్నమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకోవడానికి ఆలయంకు ఆదివారం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడింది. విద్యార్థులకు వేసవి సెలవులు ముగుస్తున్నందున అమ్మవారి ఆలయానికి పెద్దఎత్తున భక్తులు తరలివసు_న్నారు. ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మన్ తాళ్ల గోపాల్‌రెడ్డి, ఆర్చకులు పంచామృతాభిషేకం, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. భక్తులు శివసత్తుల విన్యాసాలు, డప్పుచప్పుళ్లతో బోనాలను ఆలయం చుట్టూ ఊరేగించి, అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి, జంతుబలి ఇచ్చి మొక్కులుతీర్చుకున్నారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఈఓ తన సిబ్బందితో కలిసి మౌలిక వసతులు కల్పించారు.ఈ ఆల యం జూనియర్ ఆసిస్టెంట్ వేంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయాగౌడ్, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధికి తరలివచ్చిన భక్తులు



పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

**కొమురవెల్లి, జూన్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జునస్వామి సన్నిధికి అదివారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజామున లేచి కోనేరులో స్నానం అచరించి మట్టి కుండలతో బోనం నైవేద్యం పెట్టి స్వామి వారికి నిత్య కళ్యాణం, అభిషేకం, పట్నాలు, గంగారం చెట్టుకు ముడుపు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. ఏఈవో కత్తి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ, శేఖర్, అలయ చైర్మన్ గీస బిక్షపతి, ధర్మకర్త గిరిధర్, అలయ సిబ్బంది పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో పల్లకి సేవ



ఏడుపాయల్లో పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, జూన్ 4, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత సన్నిధిలో శనివారం రాత్రి పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పల్లకి సేవ నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పల్లకిలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించుకుని రాజగోపురం నుంచి పలు వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఇఓ సారా శ్రీనివాస్, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో ఏడుపాయల కిటకిట

**పాపన్నపేట, జూన్ 4, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవానిమాత సన్నిధి ఆదివారం భక్తులతో కిటకిటగా మారింది. ఆదివారం సెలవు రోజుతో పాటు ఏరువాక పౌర్ణమి పర్వదినం కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, బోనాల సమర్పణ చేసి ఆలయ వేద పండితులు శంకరశర్మ, పార్థివ శర్మ, రామ శర్మ, మురళీధర్‌లు వేదమంత్రాలు వల్లిస్తుండగా పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఇఓ సారా శ్రీనివాస్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్ తదితరులు తగు ఏర్పాట్లు చేశారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చేరాలి....



ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కళాశాలలో చేరాలని సూచిస్తున్న అధ్యాపకులు

**మెదక్, జూన్ 4, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవతరగతి పాసైన విద్యార్థులు చేరాలని అధ్యాపకులు కోరారు. శనివారం రామాయంపేటతోపాటు అక్కన్నపేట, కోనాపూర్, నందిగామ గ్రామాలలో కళాశాల లెక్చరర్లు పెద్దఎత్తున ప్రచారం చేశారు. పదవ తరగతి పాసైన విద్యార్థుల ఇంటివద్దకు వెళ్లి ప్రభుత్వ కళాశాల వివరాలను వారికి వెల్లడించారు. అనుభవంగల అధ్యాపకులచే మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని చెప్పారు. కళాశాల లో చేరిన ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయడంతో పాటు బస్సు సౌకర్యం, ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు మల్లేశం, ఆంజనేయులు, సురేందర్‌రెడ్డి, యాదగిరి, నర్సింలుగౌడ్, శ్రీనివాసచారి, స్వామి, బాలగౌడ్ ఉన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, జూన్4 ప్రభాతవార్త:** మెదక్ పట్టణ ప్రజల ఆరాధ్య దైవం మాత నల్లపోచమ్మను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం కోసం ఎకరం భూమి కేటాయింపు పత్రాలను సంఘం ప్రతినిధులకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, నాయకులు లింగారెడ్డి, అశోక్ ఉన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

